

పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



సామాజికవేత్త పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

# జ్యోతిరావు పూలే చిరస్మరణీయుడు

బాలానగర్ : మహాత్మా జ్యోతిరావు పూలే చిరస్మరణీయుడని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ పరిధిలోని అస్మాత్‌పేట చెరువుకట్ట కోనేరు సమీపంలో నిర్వహించిన పూలే జయంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే , కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరయ్యారు. పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నరేందర్ గౌడ్, కర్రె జంగయ్య, మొక్కల నర్సింగ్, ఇర్ఫాన్, మేకల హరినాథ్, మట్టి శ్రీనివాస్, మక్కల సత్యనారాయణ, పిట్లరాజు ముదిరాజ్, బుర్రి యాదగిరి, పోచయ్య, రాజుగౌడ్, ఖదీర్, బాలరాజ్, శ్రీనివాసరెడ్డి, మిరాజ్, అశోక్, గణేశ్ పాల్గొన్నారు.

### బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ..

జీడిమెట్ల : బాల్య వివాహాలకు వ్యతిరేకం గా పోరాడిన సామాజిక వేత్త జ్యోతిరావు పూ లే అని బీఆర్ఎస్ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. పూలే జయంతిని పురస్కరించుకొని సుభాష్‌నగర్ డి విజన్ జీడిమెట్ల బస్‌డిపో వద్ద పూలే విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరికీ విద్యను అందించేందుకు పోరాడిన గొప్ప సామాజిక వేత్త పూలే అని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు హేమలతా సురేశ్‌రెడ్డి, మంత్రి సత్యనారాయణ, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాం త్, పుప్పాల భా స్కర్, రుద్ర అశోక్, సూరారం డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్, సీనియర్ నాయకులు వెంకటస్వామి, బీసీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ కోల రాజు, ప్ర ధాన కార్యదర్శి ముద్దాపురం మహేశ్ యాదవ్, కోశాధికారి కె.సురేశ్‌కుమార్, సంయుక్త కార్యదర్శి మదార్, సలహాదారులు మల్లయ్య, బీఎంఎస్.రాజు, అంజాగౌడ్, నర్సిం హులు, ఉమాదేవి, కవిత, వరలక్ష్మి పాల్గొన్నారు.

### ఘనంగా పూలే జయంతి

మియాపూర్ : పూలే జయంతిని పురస్కరించుకుని వివేకానందనగర్ డివిజన్,ఆర్పీ కాలనీలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, సతీశ్ రావు, గిరిబాబు, ఆంజనేయులు, బాబు, సత్యనారాయణ, సోమయ్య, రాంచందర్, రామ్మూర్తి, వెంకట్ రెడ్డి, శ్రీనివాసరావు, జగదీశ్ గౌడ్, యశ్వంత్, అఖిల్, మల్లేశ్, సం తోష్, వాసు, హరీశ్, ప్రవీణ్, రవి,సాయి, కిరణ్, సానప్ప, రాజు, వినయ్, హరీశ్, రవి, రాధిక, రాధ, మాధవి రెడ్డి, అవనిత, శైలజ పాల్గొన్నారు

దుండిగల్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో పూలే జయంతిని ఘనంగా నిర్వ హించారు. కుత్బుల్లాపూర్, గాజుల రామారం జంట సర్కిళ్లతో పాటు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీల పరిధిలోని వివిధ ప్రాంతాలలో పూలే విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. సుభాష్ నగర్ లో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే వివేకానంద పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నవ సమాజ నిర్మాణానికి, స్త్రీ అక్షరాస్యతకు పాటుపడిన సంఘ సంస్కర్త పూలే అని కొనియాడారు.

కేపీహెచ్‌బీ కాలనీ : మహిళా సాధికారతకు పూలే చేసిన సేవలు మరవలేనివని జనసేన ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ అన్నారు. శుక్రవారం కేపీహెచ్‌బీ కాలనీలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కొల్లా శంకర్, మహేశ్, ప్రసాద్, గుణశేఖర్ సూర్య, కళ్యాణ్, రణదీప్, అనిత పాల్గొన్నారు.

కూకట్‌పల్లి జోన్ ఆఫీస్‌లో పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జోనల్ జాయింట్ డైరెక్టర్ శంకర్, ఎస్ఈ చిన్నారెడ్డి, ఏఎంసీ శ్రీకాంత్ రెడ్డి, పద్మనాభం, ఇంద్రసేన పాల్గొన్నారు.

కొండాపూర్ : పూలే జయంతిని పురస్కరించుకొని చందానగర్‌లోని చెవిటి, మూగ (డఫ్ అండ్ డమ్) స్కూల్లో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ విచ్చేసి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మెర్సీ, అధ్యాపకురాలు శోభ, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నందూరి వెంకటేశ్వరరాజు, పాలం శ్రీను, బాలరాజు, జనార్దన్, జిల్ మల్లేశ్, సుబ్బయ్య, చంద్రశేఖర్, విజయానంద్ పాల్గొన్నారు.



మియాపూర్ : వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఆర్పీ కాలనీలో కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు



పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రామస్వామి యాదవ్, విద్యార్థులు



నిజాంపేట్ కార్పొరేషన్ బాచుపల్లి లో జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు కాసాని వీరేశ్ ముదిరాజ్



కేపీహెచ్‌బీ కాలనీలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జనసేన ఇన్‌చార్జి ప్రేమ్ కుమార్



పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జోనల్ జాయింట్ డైరెక్టర్ శంకర్, ఎస్ఈ చిన్నారెడ్డి, ఏఎంసీ శ్రీకాంత్ రెడ్డి పద్మనాభం, ఇంద్రసేన

## రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం



బాలానగర్ : ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలను బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి కోరారు. శుక్రవారం బహిరంగ సభ వాల్‌పోస్టర్‌ను విడుదల చేసిన అనంతరం వినాయకనగర్‌లోని ఆయన కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో మందడి సుధాకర్ రెడ్డి, కాజా, నర్రా దేవేందర్ రెడ్డి, రంగంపేట శ్రీనివాస్ ముదిరాజ్, రత్నం, మహేందర్ రెడ్డి, మల్లారెడ్డి, ప్రేమ్ కుమార్, సుజాత గౌడ్, ఎలజాల యాదగిరి పాల్గొన్నారు.




# సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



కుత్బుల్లాపూర్ : ఆపదలో పేదలకు ఆర్థిక భద్రతనిచ్చేది సీఎం సహాయనిధి అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. రంగారెడ్డి నగర్ డివిజన్‌కు చెందిన కలవల మరియమ్మ కేరాఫ్ ఎఱ్ఱా, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉండే కె.వరమ్మ భర్త శ్రీధర్ ఆరోగ్య పరిస్థితిపై ఎమ్మెల్యే ను ఆశ్రయించగా సీఎం సహాయ నిధి నుంచి ఒక్కొక్కరికి 2 లక్షల రూపాయల చొప్పున ఎల్వోసీ మంజూరు చేయించగా శుక్రవారం పేట్ బషీరాబాద్‌లో అందజేశారు. కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రంగరాయ ప్రసాద్, మాజీ కో– ఆప్షన్ సభ్యులు సలీం, నాయకులు సుధాకర్, యూత్ నాయకులు ఎర్వ సాయికిరణ్ పాల్గొన్నారు.





# పరామర్శ..

బాలానగర్ : ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ సాయికృష్ణ కాలనీలో నివాసం ఉండే పెద్దింటి సాల్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ శుక్రవారం సాల్‌రెడ్డి కుమారుడు జంగారెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు.

**బాలానగర్‌లో..**

బాలానగర్ డివిజన్ పరిధి వినాయక్ నగర్‌లో నివాసం ఉండే నర్సింగ్‌రావు గౌడ్ కుమారుడు ప్రవీణ్‌గౌడ్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బాలానగర్ కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి శుక్రవారం ప్రవీణ్ గౌడ్ ఇంటికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం



అల్లాపూర్ : ముంపు సమస్యకు ఎమ్మెల్యే మాధవరం నాలా విస్తరణ చేపట్టి శాశ్వత పరిష్కారం చూపారని కార్పొరేటర్ సబియా బేగం అన్నారు. రామారావు నగర్‌లో విస్తరణ పనులను అధికారులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో రూ.కోట్లు వెచించి పనులను చేపట్టారన్నారు.

### చికిత్స పొందుతూ .. గుర్తు తెలియని వ్యక్తి మృతి

మూసాపేట ఏప్రిల్ 11: చికిత్స పొందుతూ గుర్తుతెలియని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 9న కూకట్‌పల్లి పరిధి మూసాపేటలో 40 – 45 ఏండ్లు కలిగి ఉన్న ఓ గుర్తుతెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి 108 అంబులెన్స్ సహాయంతో ఉస్మానియా దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు మృతుడి వివరాలు విచారించగా ఆధారాలు తెలియలేదు. మృతదేహాన్ని మార్చురీకి తరలించి భద్రపరిచారు. బంధువులు ఎవరైనా ఉంటే కూకట్‌పల్లి పీఎస్‌లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

### మద్యం మత్తులో కిందపడి..

జగద్గిరిగుట్ట : మద్యం మత్తులో కిందపడి గుర్తు తెలియని వ్యక్తి (35) మృతి చెందాడు. జగద్గిరిగుట్ట పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఈ నెల నాలుగున అంజయ్య నగర్‌లో గుర్తు తెలియని వ్యక్తి ఓ ఇంటి పైకి ఎక్కాడు. తిరిగి వెళ్లిపోయే క్రమంలో మెట్ల పైనుంచి జారి కిందపడ్డాడు. తలకు తీవ్రగాయాలు కాగా స్థానికులు పోలీసులకు సమాచా రం అందించారు. బాధితుడిని గాంధీ ద వాఖానకు తరలించగా చికిత్స పొం దుతూ శుక్రవారం మృతి చెందాడు. అ తడి వివరాలు తెలిసినవారు జగద్గిరిగుట్ట పీఎస్‌లో తెలుపాలని పోలీసులు కోరారు.

### ప్రైవేట్ హాస్టల్ సీజ్ ..

కేపీహెచ్‌బీ కాలనీ : కేపీహెచ్‌బీ కాలనీలోని ఓ ప్రైవేట్ హాస్టల్‌ను జీహెచ్‌ఎంసీ అధికారులు సీజ్ చేశారు. కేపీహెచ్‌బీ కాలనీ ఈడబ్ల్యూఎస్ 872లో జీహెచ్‌ఎంసీ నిబంధనలకు విరుద్ధంగా.. జనావాసాల మధ్య ప్రైవేట్ హాస్టల్ ఏర్పాటు చేయడంతో స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులు స్పందించి.. హాస్టల్ నిర్వాహకులకు మూడుసార్లు నోటీసులు అందించి.. హాస్టల్ ను సీజ్ చేశారు.

# పన్నువసూళ్లలో చందానగర్ నాలుగో స్థానం




ఆస్తి పన్ను విభాగం ఏఎంసీలు, ఇతర సిబ్బందితో ఉప కమిషనర్ మోహన్ రెడ్డి

మియాపూర్, ఏప్రిల్ 11: 2024 – 25 ఆర్థిక సంవత్సరానికి గాను ఆస్తి పన్ను వసూళ్లలో చందానగర్ సర్కిల్‌కు గ్రేటర్‌లో నాలుగో స్థానం లభించిందని సర్కిల్ ఉప కమిషనర్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. పన్ను విభాగం అధికారులు, సిబ్బంది సమష్టి కృషితో ఈ గుర్తింపు లభించినట్లు తెలిపారు. పన్ను వసూళ్లలో కృషిచేసిన సిబ్బందిని బంజారాహిల్స్‌లోని బంజారా భవన్‌లో ఉన్నతాధికారులు శుక్రవారం అభినందించారు. డీసీ మాట్లాడుతూ.. గత ఆర్థిక సంవత్సరానికి గాను సర్కిల్ రూ.109 కోట్ల వసూళ్లను చేపట్టి బల్దియాలో నాలుగో స్థానంలో నిలిచిందన్నారు. ఏఎంసీలు టీఐలు బీసీలు అందరి కృషి ఫలితంగా పురోగతి సాధించామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను ఎర్లీ బర్డ్ పథకం ఈ నెల అమలులో ఉంటుందని ఏకకాలంలో చెల్లించి ఐదు శాతం రాయితీని పొందాలని కోరారు. వరుస మూడు రోజుల సెలవుల నేపథ్యంలో క్షేత్రస్థాయి బిల్ కలెక్టర్లు, సర్కిల్ కార్యాలయంలో సిటిజన్ సేవ కేంద్రాలు అందుబాటులో ఉంటాయని పన్నుదారులు చెల్లింపు నిమిత్తం అవకాశాన్ని వినియోగించుకోవాలని డీసీ మోహన్ రెడ్డి కోరారు. కార్యక్రమంలో సర్కిల్ పన్ను విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీ కాలనీ : వసంత నగర్ సెక్షన్ పరిధిలో విద్యుత్ లైన్ మరమ్మతు పనుల కారణంగా సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ వాణి తెలిపారు. నేడు ఉదయం 9 నుంచి 11 గంటల వరకు గోకుల్ ప్లాట్స్, వినాయక పార్క్ కాలనీ, వెంకటరమణ కాలనీ, సాయి హిల్స్, ప్రజయ్, మెగా పోలీస్, గోపాల్ నగర్, సాయినగర్, సర్దార్ పటేల్ నగర్, వసంత నగర్, ధర్మారెడ్డి కాలనీ పేజ్ – 2, కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేజ్, ఎన్ఆర్ఏ కాలనీ, సీబీసీఐడీ కాలనీ, ఎస్ ఎస్ కాలనీ, భగత్ సింగ్ నగర్ పేజ్ – 2 పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు.

**కూకట్‌పల్లి సబ్ స్టేషన్ పరిధిలో..**

ఉదయం 9 నుంచి 11 గంటల వరకు దయార్ గూడ, దేవినగర్, శ్రీ సాయి నగర్, రామయ్య నగర్, వెంకట్రావు నగర్ పరిసర ప్రాంతాల్లో.. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వివేకానంద నగర్, వడ్డేపల్లి నివాసం, వేంకటేశ్వర స్వామి టెంపుల్ పరిసర ప్రాంతాల్లో సరఫరా నిలిచిపోతుందని ఏఈ చైతన్య తెలిపారు.

మాదాపూర్ : ఫీడర్ మరమతుల కారణంగా చందానగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ ను తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు ఏఈ దీప్తి తెలిపారు. ఇందులో భాగంగా 11 కె.వి. ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ ఫీడర్ పరిధిలోని ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ, సప్తగిరి కాలనీ, ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి 11:30 గంటల వరకు, 11 కె.వి. వైశాలి నగర్ పరిధిలోని ఏపీజీవోస్ కాలనీ, వైశాలి నగర్ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి 11:30 గంటల వరకు, 11 కె.వి. ఆదిత్య ఇంపీరియల్ హైట్స్ పరిధిలోని ఆదిత్య ఇంపీరియల్ హైట్స్, ప్రకాశ్ నగర్, వినాయక్ నగర్ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి 11:30 గంటల వరకు, 11 కె.వి. మార్తాండ నగర్ ఫీడర్ పరిధిలోని మార్తాండ నగర్, న్యూ హఫీజ్‌పేట్ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి 11:30 గంటల వరకు విద్యుత్‌ను నిలిపివేయనున్నట్లు ఆమె తెలిపారు.

మియాపూర్ : విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం 11 కె.వి. ఆదిత్య నగర్ ఫీడర్ పరిధిలో ఆదిత్యనగర్, శుభోదయ కాలనీ, తులసి నగర్, ప్రగతి నగర్ రోడ్ ప్రాంతాల్లోశనివారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు , 11 కె.వి. అడ్డగుట్ట ఫీడర్ పరిధిలో అడ్డగుట్ట రోడ్ నంబర్ 1 నుంచి 7 వరకు, ఫేజ్ –2 భాగ్యనగర్, సమతా నగర్, జయ నగర్ ,కళామందిర్ ప్రాంతాల్లో మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు భాగ్యనగర్ ఏఈ షాబాజ్ తెలిపారు.

### ఆత్మహత్య..అనుమానాస్పదం

దుండిగల్ : అనుమానాస్పద స్థితిలో ఓ మేల్ స్టాఫ్‌నర్స్ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బాచుపల్లి పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు, ఉద్యోగులు తెలిపిన ప్రకారం.. పశ్చిమ బెంగాల్‌కు చెందిన మెహరాజ్ ఆలం(24) నాలుగేండ్లుగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, బాచుపల్లిలోని ఎస్ ఎల్‌జీ దవాఖానలో మేల్ స్టాఫ్‌నర్స్‌గా పనిచేస్తూ, అందులోనే ఉంటున్నాడు. గురువారం రాత్రి కుటుంబ సభ్యులతో వీడియో కాల్‌లో మాట్లాడిన ఆలం, శుక్రవారం ఉదయం అధిక మోతాదులో మత్తు మందు ఇంజక్షన్ తీసుకుని అపస్మారక స్థితిలో ఉండగా.. తోటి ఉద్యోగులు గమనించి యాజమాన్యానికి సమాచారం అందించారు.

యాజమాన్యం అతడికి చికిత్స అందించేందుకు ప్రయత్నించినప్పటికీ పరిస్థితి విషమించడంతో అప్పటికే మృతి చెందాడు. విషయాన్ని వెలుగులోకి రాకుండా యజమాన్యం ప్రయత్నించడం పలు అనుమానాలకు తావిస్తోంది. పోలీసులు సైతం డెడ్ బాడీని గుట్టు చప్పుడు కాకుండా గాంధీ వైద్యశాలకు తరలించారు. దవాఖాన యాజమాన్యం ఫిర్యాదు మేరకే పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలుస్తున్నది. కాగా.. గడిచిన ఆరు నెలలుగా హాస్పిటల్‌లో పనిచేసే స్టాఫ్ ఎవరికీ కూడా దవాఖాన యాజమాన్యం జీతాలు ఇవ్వడంలేదని పలువురు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ‘ఎంఎల్ఆర్’లో అంతర్జాతీయ సదస్సు

దుండిగల్ : దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం ‘సాంకేతికత ద్వారా ఆరోగ్య సంరక్షణలో విప్లవాత్మక మార్పులు’ అంశంపై అంతర్జాతీయ స్థాయి సదస్సు ప్రారంభమైంది. శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు.. 700 మందికిపైగా పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన బిట్స్ పిలాని ప్రొ.డా.స్వాతి బిస్వాస్ ఆవిష్కరణల్లో అంతర్జాతీయ సహకార ప్రాముఖ్యతపై మాట్లాడారు. డైరెక్టర్ ధీరేన్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.అర్నబ్ మల్లిక్, మోనాస్ యూనివర్సిటీకి చెందిన అంతర్జాతీయ అతిథి డా.మహేందర్ శేఖర్ సదస్సుకు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు.



### పార్క్ చేసిన బైక్ మాయం

అల్లాపూర్ : పార్క్ చేసిన బైక్ మాయమైన ఘటన అల్లాపూర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజమండ్రికి చెందిన దుర్గారావు కుటుంబ సభ్యులతో పర్వతనగర్‌లో ఉంటున్నాడు. 8 నెలల క్రితం తన కుమారుడు గౌరీశంకర్‌కు బుల్లెట్ కొనిచ్చాడు. డ్యూటీ ముగించుకొని బుధవారం రాత్రి బైక్ ఇంటి ఎదుట పార్క్ చేశారు. తెల్లారేసరికి బైక్ కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికిన ఫలితం లేకపోవడంతో అల్లాపూర్ పోలీసులను ఆశ్రయించారు. వారి ఫిర్యాదు మేరకు అల్లా కేసు నమోదు చేసుకొని సీసీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.



## హనుమాన్ జయంతి శుభాకాంక్షలు

కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. హనుమంతుడి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని.. హనుమాన్ జయంతి వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని కోరారు.

### నేడు శోభాయాత్ర

కేపీహెచ్బీ కాలనీ రామసేన ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న విరాట్ శోభాయాత్రలో భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కేపీహెచ్‌బీ కాలనీ అధ్యక్షుడు ఎస్. ప్రీతం రెడ్డి కోరారు. నేడు (శనివారం) సాయంత్రం 5:30 గంటలకు కాలనీ మూడో పేజ్‌లోని రమ్య గ్రౌండ్ వద్ద హిందూ బంధువులందరూ విజయవంతం చేయాలని కోరారు.

### కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 11 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో శుక్రవారం కూరగాయల ధరలు (కేజీ–రూపాయలు) కింది విధంగా ఉన్నాయి. టమాట 15, వంకాయ 18, బెండకాయ 40, పచ్చిమిర్చి 40, బజ్జి మిర్చి 23, కాకరకాయ 35, బీరకాయ 40, క్యాబేజి10, ఫ్రెంచ్ బీన్స్ 65, క్యారెట్ 18, కాలీఫ్లవర్ 18, దొండ 26, చిక్కుడు 55, గోరుచిక్కుడు 40, బీట్‌రూట్ 15, క్యాప్సికం 40, ఆలుగడ్డ 24, కీరా 15, దోసకాయ 18, సొరకాయ 15, పొట్లకాయ 20, కందగడ్డ 85, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 20, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 35, ముల్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు(12) 60 నుంచి 70, మునగకాయ(1) 5 నుంచి 6, పచ్చి బఠాని ...., పొప్పడికాయ 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, కరివేపాకు 70గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9:30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.